జనవరి 23, 2006

## అకౌంట్ పేయీ చెక్కుల వసూళ్ళు -
## "లబ్ధిదారేతర ఖాతాలకు నిధులు జమ చేయడంపై నిషేధం"

ఇటీవల కొన్ని కంపెనీల వాటాల జారీ విధానాన్ని కొందరు వ్యక్తులు/వ్యవస్థలు దుర్వినియోగం చేసిన తీరుపై సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా వారు సమర్పించిన నివేదిక దృష్ట్యా భారత రిజర్వు బ్యాంకు, మార్కెట్ శక్తులు బ్యాంకులను వంచించిన తీరుపై, సమగ్ర పరిశోధన చేపట్టింది. నిబంధనలకు విరుద్ధంగా, బ్యాంకులు డిపాజిటరీ సేవా సంస్థలతో కుమ్మక్కయి వేరే వ్యక్తులకు చెందిన అకౌంట్ పేయీ చెక్కులను బ్రోకర్ల ఖాతాలకు మళ్లించిన విషయం బ్యాంకు గమనించింది. ఇది చెల్లింపుల వ్యవస్థ దుర్వినియోగానికి, వ్యవస్థలో అక్రమాలు చోటు చేసుకోడానికి దారితీసింది. బ్యాంకులే కనక చెక్కుల వసూళ్లకు సంబంధించిన నియమ నిబంధనలను పాటించి ఉన్నట్లయితే వ్యవస్థ ఇంత దారుణంగా వంచించబడి ఉండేది కాదు. ఈరకమైన పెడదోవ పట్టిన విధానాల వల్ల అనేక రకాలైన ఆర్థిక పరమైన ముప్పులకు బ్యాంకులు గురవుతాయి. కాబట్టి ఇలాంటి చర్యలను విజ్ఞత గల మార్కెట్ ప్రాక్టిసెస్‌గా (వాణిజ్య విధానాలుగా) పరిగణించ లేము.

కనుకనే భారతీయ రిజర్వు బ్యాంకు అకౌంట్ పేయీ చెక్కులను అందులో పేర్కొనబడిన లబ్ధిదారుని ఖాతాకు తప్ప మరే ఇతర వ్యక్తి ఖాతాకు బ్యాంకులు జమ చేయడాన్ని నిషేధించాలని భావిస్తోంది. అందుచేత అన్ని బ్యాంకులు, ఇకపై, అకౌంట్ పేయీ

చెక్కులను అందులో పేర్కొన్న వ్యక్తికి తప్ప వేరే ఎవరి తరపునైనా వసూలు చేయరాదనే బ్యాంకు ఆదేశిస్తోంది.

దీనికి సంబంధించిన సర్క్యులర్‌ను భారతీయ రిజర్వు బ్యాంకు వారి వెబ్‌సైట్ (www.rbi.org.in) **నందు చూడవచ్చును.**

**పి.వి.సదానందన్**
మేనేజర్

పత్రికా ప్రకటన : 2005 - 2006/928